


బోయ, వాల్మీకులను ఎస్‌టిల్లో చేర్చొద్దు

బుట్టాయగూడెం: బోయ వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చేందుకు అసెంబ్లీలో చేసిన తీర్మానం వెనక్కి తీసుకోవాలని ఎపి గిరిజన సంఘం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తెల్లం రామకృష్ణ, ధర్మల రమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బిసి-ఎ జాబితాలో ఉన్న బోయ, వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చుతూ సిఎం జగన్ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అసెంబ్లీ తీర్మానం చేయడం దుర్మార్గపు చర్య అన్నారు. సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందిన గిరిజనేతరులకు ఎస్‌టి రిజర్వేషన్ కల్పించడంతో నిజమైన ఆదివాసులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ చర్యల వలన నిజమైన గిరిజనుల భూములు అన్యాక్రాంతమవుతాయని విద్య, ఉద్యోగం, ఉపాధి అవకాశాల్లో ఘర్షణ పెరుగుతాయన్నారు. రాజకీయ పదవులు కోల్పోతారని రాజకీయ, అధికార పెత్తనం పెరిగి గిరిజనులు తమ ప్రాంతాల్లో నిరాశ్రయులుగా మారుతారన్నారు. గిరిజనుల పట్ల జగన్‌కు చిత్తశుద్ధి లేదన్నారు.

సిఎం సారూ.. కొల్లేరు హామీలు గుర్తున్నాయా..!

రెగ్యులేటర్ల నిర్మాణం ఏమైందో

ముందుకు సాగని భూముల రీసర్వే

ధ్వంసం చేసిన జిరాయితీ భూముల కోసం రైతుల ఎదురుచూపు

కొల్లేరు గ్రామాల్లో తాగునీరు, ఉపాధి సమస్యలతో జనం సతమతం

పోలవరం నిర్వాసితుల పరిహారం సం'గతేంటీ'

నేడు దెందులూరులో సిఎం జగన్ పర్యటన

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

సిఎం సారూ.. కొల్లేరుపై గుప్పించిన హామీలు అమలు చేసేదెప్పుడంటూ అక్కడి ప్రజలు ప్రశ్నిస్తున్న పరిస్థితి ఉంది. శనివారం కొల్లేరు ప్రాంతమైన దెందులూరు పర్యటనకు సిఎం జగన్ రానుండటంతో కొల్లేరు ప్రజలకు ఆయన ఇచ్చిన హామీలపై సర్వత్రా చర్చ సాగుతోంది. 2022 మే 16న గణపవరంలో సిఎం పర్యటించారు. ఈ సందర్భంగా కొల్లేరు ప్రజలకు పలు హామీలు గుప్పించారు. దాదాపు ఏడాది అవుతున్నా ఇప్పటికీ అవేమీ అమలుకు నోచుకోని దుస్థితి ఉంది. కొల్లేరులోకి సముద్రం నుంచి ఉప్పునీరు రాకుండా ఆకివీడు మండలం దుంపగడప, మొగల్తూరు మండలం పడితడక వద్ద, మొళ్లపర్రు గ్రామాల సమీపాన మొత్తం మూడు రెగ్యులేటర్లు నిర్మించనున్నట్లు ప్రకటించారు. అందుకుగాను రూ.412 కోట్లు అంచనాలకు సంబంధించి ఉత్తర్వులు సైతం జారీ చేసినట్లు తెలిపారు. టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి జూన్‌లో శంకుస్థాపన చేయనున్నట్లు హామీ ఇచ్చారు. దాదాపు ఏడాది గడిచిపోయింది. ఇప్పటి వరకూ రెగ్యులేటర్ల నిర్మాణానికి సంబంధించి శంకుస్థాపన సైతం జరగలేదు. అసలు రెగ్యులేటర్ల నిర్మాణం జరిగేనా అనే అనుమానం నెలకొంది. ప్రకటనలు గొప్పగా ఉంటున్నా ఆచరణకు మాత్రం నోచుకోవడం లేదనే చర్చ జనాల్లో నెలకొంది. అదే సభలో కొల్లేరు భూములకు సంబంధించిన రీసర్వే పనులు గురించి మాట్లాడుతూ కరోనా కారణంగా పనులు ముందుకు సాగలేదని, త్వరలోనే పూర్తి చేస్తామని సిఎంనే స్వయంగా ప్రకటించారు. కొల్లేరులో భూముల రీసర్వే జరిగితే ఎన్నో కుటుంబాలకు ప్రయోజనం చేకూరనుంది. ఆపరేషన్ కొల్లేరు పేరుతో 2006లో ప్రభుత్వం జిరాయితీ భూముల్లోని చెరువులను సైతం బాంబులు పెట్టి ధ్వంసం చేసింది. కనీసం పరిహారం కూడా ఇవ్వలేదు. ధ్వంసం చేసిన జిరాయితీ భూములకు సంబంధించి లెక్కలు తేల్చి అప్పగించాలని కొల్లేరు ప్రజలు ఎప్పటి నుంచో కోరుతున్నారు. రీసర్వే జరిగితే దాదాపు పది వేల ఎకరాల వరకూ రైతులకు అందే అవకాశం ఉందని వైసిపి ఎంఎల్‌ఎలు సైతం చెబుతున్నారు. రీసర్వే పనులు పూర్తి చేసి జిరాయితీ భూముల లెక్క ఇప్పటికీ తేల్చని పరిస్థితి నెలకొంది. కొల్లేరు పర్యాటక అభివృద్ధికి సంబంధించి హామీలు కాగితాలకే పరిమితమయ్యాయి. కొల్లేరు ప్రాంత ఎంఎల్‌ఎలతో జిల్లా అధికారులు పర్యాటకాభివృద్ధిపై సమావేశం సైతం నిర్వహించారు. బోటు షికారుతోపాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలపై చర్చలు జరిగాయి. ఏడాది గడుస్తున్నా ఇప్పటికీ ఒక్క అడుగు కూడా ముందుకు పడిన దాఖలాలు లేవు. దీంతో కొల్లేరు ప్రాంత ప్రజలకు సరైన ఉపాధి లేక వలస పక్షుల్లా వివిధ రాష్ట్రాలకు వెళ్లి బతుకులు నెట్టుకొస్తున్నారు. కొల్లేరు గ్రామాల్లో తాగునీటి సమస్యతో జనం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చెట్టున్నపాడు, మల్లవరంతోపాటు కైకలూరు మండలంలోని అనేక గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొల్లేరు గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి ఆగడాలలంకలో రూ.20.61 కోట్లతో రిజర్వాయర్ తరహా ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించినా ఇప్పటికీ అడుగు ముందుకు పడలేదు. తాగునీటి సమస్య పరిష్కరించాలని కొల్లేరు ప్రజలు కోరుతున్నా పెద్దగా పట్టించుకోని దుస్థితి నెలకొంది.



సభా ప్రాంగణం



ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎంఎల్‌ఎ అబ్బయ్య చౌదరి, కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, ఇతర అధికారులు

పోలవరం నిర్వాసితుల సం'గతేంటీ'

పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులను అన్నివిధాలా ఆదుకుంటామని ప్రభుత్వం చెబుతున్న మాటలకు, ఆచరణకు ఏమాత్రం పొంతన లేకుండాపోయింది. ఇది కేంద్రం పరిధిలోని ప్రాజెక్టు అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు సాధించడంలో పూర్తిగా విఫలమైంది. 41.15 కాంటూరు వరకూ ఉన్న గ్రామాల నిర్వాసితులకు వెంటనే పరిహారం అందించి ఖాళీ చేయిస్తామని గడిచిన జులైలో విరుచుకుపడిన వరదల సమయంలో అక్కడ పర్యటించిన సిఎం హామీ ఇచ్చారు. నెలలు గడిచిపోతున్నా పరిహారం మాత్రం అందలేదు. 41.15 కాంటూరు పరిధిలో కుక్కునూరు మండలంలో ఎనిమిది గ్రామాలు ఉండగా 2,977 కుటుంబాలు ఉన్నాయి. వేలేరుపాడు మండలంలో 15 గ్రామాలుండగా 4,094 కుటుంబాలు ఉన్నాయి. రెండు మండలాల్లోనూ ఖాళీ చేయించాల్సిన కుటుంబాలు 7,071 ఉన్నట్లు లెక్కలు తేల్చారు. ఇప్పటి వరకూ మొత్తంగా 200 కుటుంబాలకు మాత్రమే పరిహారం అందినట్లు తెలుస్తోంది. వేసవి వచ్చేసింది. అనంతరం వర్షాకాలం ప్రారంభం కానుంది. పరిహారం ఇస్తారో లేదో కూడా తెలియని దుస్థితి నెలకొంది. అంతేకాకుండా పునరావాస ప్యాకేజీ రూ.పది లక్షలు ఇస్తామని, 2006కు ముందు సేకరించిన భూములకు రూ.ఐదు లక్షలు చొప్పున ఇస్తామని నిర్వాసితులకు ఎన్నికల్లో హామీ ఇచ్చారు. ఈ హామీలు కూడా నెరవేర్చని పరిస్థితి ఉంది. సిఎం జిల్లాకు రానుండటంతో తమ సంగతేంటంటూ నిర్వాసితులు ప్రశ్నిస్తున్నారు. ఇక 45.72 కాంటూరు పరిధిలో ఉన్న 14,703 కుటుంబాల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.

సిఎం పర్యటన సాగేదిలా

శనివారం ఉదయం పది గంటలకు తాడేపల్లి నివాసం నుంచి సిఎం బయలుదేరుతారు. 10.30 గంటలకు దెందులూరు చేరుకుంటారు. 10.50 గంటలకు బహిరంగ సభలో వైఎస్ఆర్ ఆసరా ఆర్థిక సాయాన్ని సిఎం విడుదల చేస్తారు. అనంతరం ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారు. మధ్యాహ్నం 1.05 గంటలకు దెందులూరు నుంచి బయలుదేరి 1.35కు తాడేపల్లిలోని నివాసానికి చేరుకుంటారు.

సిఎం పర్యటన ఏర్పాట్లు పూర్తి

దెందులూరు : దెందులూరులో ఈనెల 25వ తేదీన వైఎస్ఆర్ ఆసరా మూడో విడత ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న సిఎం జగన్ పర్యటనకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ ఏర్పాట్లను శుక్రవారం ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త, ఎంఎల్‌సి తలశిల రఘురాం, దెందులూరు శాసనసభ్యులు కొఠారు అబ్బయ్య చౌదరి, జెడ్‌పి ఛైర్మన్ కవురు శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, జాయింట్ కలెక్టర్ పి.అరుణ్‌బాబు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ విధి నిర్వహణలో నిర్లక్ష్యానికి తావులేకుండా ఎవరికి అప్పగించిన బాధ్యతలను వారు సమర్ధవంతంగా నిర్వర్తించాలన్నారు. కార్యక్రమానికి హాజరయ్యే మహిళలకు, ప్రజలకు ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. సభా వేదిక, హెలిప్యాడ్ ఏర్పాట్లను వారు పరిశీలించారు. వీరివెంట శెట్టిబలిజి కార్పొరేషన్ డైరెక్టర్ గుబ్బల తమ్మయ్య, నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్ర, ఏలూరు ఆర్‌డిఒ కె.పెంచల కిషోర్ ఉన్నారు.

భద్రతా బలగాలు ఇప్పటికే దెందులూరు సభాస్థలితో పాటు పరిసర ప్రాంతాలను ఎస్‌జిటి బృందం తమ ఆధీనంలోకి తీసుకున్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్ వద్ద నుంచి ప్రత్యేక వాహనంలో సభాస్థలికి చేరుకుంటారు. ఈ మేరకు అధికారులు ట్రయల్ రన్ చేశారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా హెలిప్యాడ్ నుంచి సభాస్థలి వరకూ బారికేడ్లు ఏర్పాటు చేశారు. సభకు హాజరైన వారికి తాగునీరు వంటి సౌకర్యాలను పర్యవేక్షించారు. పార్కింగ్ కోసం ప్రత్యేక స్థల ఏర్పాటు చేశారు. జన సమీకరణ కోసం ఇప్పటికే డ్వాక్రా గ్రూపులకు వాహనాలు ఏర్పాట్లు చేశారు.

జిల్లా రైతుల సమస్యలు పరిష్కరించాలని

సిఎం జగన్‌కు రైతుసంఘం బహిరంగ లేఖ

'చింతలపూడి ఎత్తిపోతల' పనులు పూర్తి చేయండి

భూ నిర్వాసిత రైతులకు మార్కెట్ ధర ప్రకారం పరిహారమివ్వాలని డిమాండ్

ప్రజాశక్తి - ఏలూరు

జిల్లాకు వస్తున్న సిఎం జగన్ రైతాంగ సమస్యలపై దృష్టిసారించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఏలూరు జిల్లా కమిటీ కోరింది. శనివారం జిల్లాకు వస్తున్న సిఎంకు రాసిన బహిరంగలేఖను ఎపి రైతుసంఘం నాయకులు స్థానిక పవర్‌పేటలోని అన్నే భవనంలో శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నిమ్మగడ్డ నరసింహ, జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలు, వడగళ్ల వానతో వర్జీనియా పొగాకు, మొక్కజొన్న, మామిడి, మిర్చి తదితర పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందని, రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. పంట నష్టాలను వెంటనే నమోదు చేసి పరిహారం ఇచ్చి ఆదుకోవాలని కోరారు.

చింతలపూడి ఎత్తిపోతల పథకం, గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతులకు ప్రయివేటు మార్కెట్ ధర ప్రకారం ఎకరాకు రూ.45 లక్షలు ఇచ్చి ఆదుకోవాలన్నారు. చింతలపూడి ఎత్తిపోతల పనులు పూర్తి చేసి జిల్లాలోని మెట్టప్రాంత రైతాంగానికి సాగునీరు అందించాలన్నారు. వ్యవసాయ పంపుసెట్లకు మీటర్ల బిగింపు ఆపాలని, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని కోరారు. దిగుబడులు రాక నష్టపోయిన మొక్కజొన్న విత్తన రైతులకు నష్టపరిహారం ఇప్పించి ఆదుకోవాలని, మొక్కజొన్న సీడ్ కంపెనీల మోసాల అరికట్టాలని కోరారు. ధాన్యం కొనుగోలులో సమస్యలను ముందస్తుగానే పరిష్కరించాలన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైతులకు సొమ్ములు చెల్లించాలన్నారు. జిల్లాలో సారవంతమైన భూములను అక్రమంగా ఆక్వా చెరువులుగా మార్చడాన్ని నిరోధించాలని కోరారు. ఆయిల్ పామ్, కోకో, కొబ్బరి, నిమ్మ రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. పెదవేగి ఆయిల్ ఫెడ్ కర్మాగారాన్ని ఆధునీకరించాలన్నారు. చనిపోయిన పాడి పశువులకు ప్రమాద బీమా పరిహారం బకాయిలు పాడి రైతులకు అందించాలని డిమాండ్ చేశారు. దొండ పందిళ్లు, ఇతర ఉద్యాన పంటల సబ్సిడీ బకాయిల నిధులు, మినీ గోకులం షెడ్ల బిల్లుల బకాయిలు విడుదల చేసి రైతాంగానికి అందించాలని కోరారు. భూ యజమానులతో సంబంధం లేకుండా కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులిచ్చి వడ్డీ లేని పంట రుణాలు, నష్టపరిహారాలు, బీమా పరిహారాలు అందించాలని కోరారు. జిల్లాలోని రైతాంగ సమస్యల పరిష్కారానికి సిఎం జగన్ తగు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం జిల్లా కన్వీనర్ కొర్ని అప్పారావు, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కట్టా భాస్కర్‌రావు, జిల్లా కమిటీ సభ్యులు సున్నా వెంకట్రావు పాల్గొన్నారు.

చలో ఢిల్లీ విజయవంతం చేయాలని విస్తృత ప్రచారం

ప్రజాశక్తి - భీమడోలు

వచ్చేనెల ఐదో తేదీన చేపడుతున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కౌలు రైతుల సంఘం మండల కన్వీనర్ వెజ్జు శ్రీరామచంద్రమూర్తి పిలుపునిచ్చారు. ఢిల్లీలో నిర్వహించే కార్మిక, కర్షక ఐక్య ర్యాలీ ప్రచార కరపత్రాల పంపిణీని పూళ్లలో శుక్రవారం చేపట్టారు. ఈ కార్యక్రమానికి నాయకత్వం వహించిన శ్రీరామచంద్రమూర్తి గ్రామపంచాయతీ పరిధిలోని పలు ఆవాస ప్రాంతాల్లో పర్యటించి రైతులను కలిశారు. చలో ఢిల్లీ కార్యక్రమ లక్ష్యాలను వివరించారు. పలువురు రైతులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లు రంగారావు, అల్లు శ్రీనివాసరావు, నోచర్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఉంగుటూరు : కేంద్రప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు వచ్చేనెల ఐదో తేదీన చేపడుతున్న చలో ఢిల్లీ కార్యక్రమంలో కార్మిక - కర్షకులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కొక్కిరపాటి వెంకట్రావు పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కోండ్రు చిన్నఅంజయ్య, కె.అశోక్, పెండెం ప్రసాదరావు, కె.వెంకట్రావు, కె.మారియ్య పాల్గొన్నారు.

నిడమర్రు: చలో ఢిల్లీని జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు, వ్యవసాయ కార్మికసంఘం, రైతు సంఘాల ఆధ్వర్యంలో నిడమర్రులో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నారపల్లి రమణరావు, రైతు సంఘం నాయకులు కోన శ్రీనివాసరావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గవర సత్యనారాయణ, లావేటి చంద్రరావు, కంచ వరప్రసాద్, చింతల నాగేశ్వరరావు పాల్గొన్నారు.



ముసునూరు మండలంలో ప్రచారం..

ముసునూరు : మండలంలోని ముసునూరు, గోపవరం, యల్లాపురం గ్రామాల్లో ఉపాధి హామీ పని ప్రదేశాల్లో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కూలీలకు చలో ఢిల్లీ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు పిల్లి మురళీ పాల్గొన్నారు.

కలిదిండి : వచ్చేనెల ఐదో తేదీన జరిగే చలో ఢిల్లీని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి డిఎన్‌విడి.ప్రసాద్ ఉద్యోగ, కార్మిక, ప్రజలకు పిలుపునిచ్చారు. కలిదిండిలోని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో చలో ఢిల్లీ గోడ పత్రికను ఆవిష్కరించారు. గ్రామాల్లో కరపత్రాల పంపిణీ ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రచారం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు శేషపు మహంకాళిరావు, జక్కుల మహేష్, పెరుమాళ్ల సత్యనారాయణ, వెంకటేశ్వరారావు, రైతు సంఘం నాయకులు వీరవల్లి భాస్కరరావు, సాంబయ్య పాల్గొన్నారు.

దోమల నిర్మూలనతో వ్యాధులు దూరం

ప్రజాశక్తి - ఏలూరు టౌన్

దోమల నిర్మూలనలో ప్రజలు భాగస్వాములు కావాలని, దోమలు మానవాళికి పెనుముప్పుగా పరిణమించాయని జిల్లా మలేరియా నియంత్రణ అధికారి పివిఎస్.ప్రసాద్ సూచించారు. డ్రైడే కార్యక్రమంలో భాగంగా ఏలూరు శివగోపాలపురం ఇశ్రాయేలు పేటలో ప్రజలకు అవగాహన కల్పించారు. దోమకాటు ప్రమాదకరమని డెంగీ, మలేరియా, చికున్‌గున్యా వంటి ప్రాణాంతక వ్యాధులు సంభవిస్తాయని వివరించారు. డెంగీ మలేరియా కారక దోమలు గృహాల్లో, ఆరుబయట ఉండే నీటితొట్టెలు, డ్రమ్ములు, పూల కుండీలు, ఫ్లవర్‌వాజులు, రుబ్బురోళ్లు, ఫ్రిడ్జ వెనుక బాక్స్, ఎయిర్ కూలర్స్, పాతటైర్లు, వాడేసిన కొబ్బరిబొండాలు, ప్లాస్టిక్ వస్తువులు, మొదలుగు నీటి నిల్వ ప్రాంతాల్లో ఆవాసలు ఏర్పరచుకుంటాయని తెలిపారు. ప్రజలు వారానికి ఒకసారి నీటి నిల్వ ప్రాంతాలను పరిశుభ్రపరుచుకుని ఆరబెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు నగర పాలక సంస్థ కోఆప్షన్ సభ్యులు మున్నుల జాన్ గురునాథ్, టైటాస్ నగర్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి అజయ్ కుమార్, అసిస్టెంట్ మలేరియా అధికారి గోవిందరావు, హెల్త్ అసిస్టెంట్స్ రమేష్, శ్రీనివాస్, ఎఎన్ఎంలు జయప్రద, సుబ్బలక్ష్మి, సుధారాణి, జ్యోతి, సచివాలయ ఎడ్మిన్ సాయి, ఆశా కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

దళితులపై దాడులను ఖండిస్తూ నిరసన దీక్ష

ప్రజాశక్తి - ఏలూరు టౌన్

ఆదివాసీలపై, దళితులపై, మహిళలపైన దాడులను ఖండిస్తూ, కుల సంఘాలకు అతీతంగా యువదళిత నాయకులు యువజన జెఎసిగా ఏర్పడి ఏలూరులో శుక్రవారం నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా యువ నాయకులు మాట్లాడుతూ త్వరలోనే ఏలూరు జిల్లావ్యాప్తంగా యువజన జెఎసి ఏర్పాటు చేసి ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలకు ఎక్కడ అన్యాయం జరిగిన యువజన జేఏసీ తరుపున అండగా ఉండి వారికోసం న్యాయపోరాటం చేస్తామన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం బాధితుల పక్షాన నిలబడకపోతే, వారికి తగిన న్యాయం చేయకపోతే, దాడులు చేసే వారిపై ప్రతి దాడులు చేయడానికి కూడా వెనుకాడబోమని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు. కార్యక్రమంలో నూకపెయ్యి కార్తీక్, ఉపాసక పాము రవీంద్రనాథ్, ఉపాసక మత్తే గౌతమ్ సిద్ధార్థ (బాబి), రెల్లి సంఘ నాయకులు బంగారు రజిని కుమార్, దళిత నాయకులు కాపుదాసి రవికుమార్, కాంద్రు రవితేజ, ప్రత్తిపాటి వినీత్, మేతర అజయ్, బిసి నాయకులు రాజు, సొంగా మధు, పిట్టా రాహుల్, గంగాధర్, జిజ్జువరపు ప్రతాప్, పొట్ల విజయకుమారి పాల్గొన్నారు.

కళ్లజోళ్ల సరఫరాకు సీల్డ్ టెండర్లు స్వీకరణ

ప్రజాశక్తి - ఏలూరు టౌన్

జిల్లాలో పాఠశాలల్లోని పిల్లలకు కంటి పరీక్ష కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని కంటి పరీక్షలు చేసిన పిల్లలకు కళ్లజోళ్ల పంపిణీకి అవసరమైన కళ్లజోళ్ల సరఫరాకు సీల్డ్ టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు డిఎంహెచ్‌ఒ డాక్టర్ డి.ఆశ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గలవారు ఈనెల 30వ తేదీ సాయంత్రం ఐదు గంటల్లోపు సీల్డ్ టెండరును జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్, జిల్లా అంధత్వ నియంత్రణ సొసైటీ, ఏలూరు వారి కార్యాలయంలో సమర్పించాలని కోరారు. 31వ తేదీ ఉదయం 11 గంటలకు సీల్డ్ టెండర్లు జెసి 'సమక్షంలో తెరవబడునన్నారు. ఇతర వివరాలకు https://eluru.ap.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించాలని కోరారు.

3,89,446 మంది మహిళలకు ఆసరా లబ్ధి

ప్రజాశక్తి - ఏలూరు

వైఎస్ఆర్ ఆసరా మూడో విడతలో జిల్లాకు సంబంధించి 39,539 డ్వాక్రా సంఘాల్లోని 3,89,446 మంది మహిళలకు రూ.362.28 కోట్ల లబ్ధి చేకూరనుంది. ఈ నగదు ఈనెల 25వ తేదీన జమకానుంది. ప్రస్తుతం ఇస్తున్న మూడో విడత ఆసరా మొత్తంను కలుపుకొని మొత్తంగా మూడు విడతల్లో రూ.1087 కోట్లు 3.89 లక్షల మహిళలకు లబ్ధి చేకూరనుంది.

కొనసాగిన దోసపాడు దళితుల రిలే నిరాహార దీక్ష

144, 145 సెక్షన్‌లు ఎత్తివేయాలి

కోనేరు రంగారావు భూ కమిటీ సిఫార్సులు, అసైన్డ్, సీలింగ్ చట్టాల అమలు చేయాలి

9/77చట్టం ప్రకారం భూములు పేదలకు ఇవ్వాలి

దీక్షలో పాల్గొన్న నేతలు, దళితుల డిమాండ్

ప్రజాశక్తి - దెందులూరు

మండలంలోని దోసపాడుకు చెందిన పేదల భూములను అక్రమంగా అనుభవిస్తున్న భూస్వాముల నుంచి ప్రభుత్వం స్వాధీనం చేసుకుని దళితులకు పంపిణీ చేయాలని కోరుతూ చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారం రెండో రోజూ కొనసాగాయి. రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ రిలే నిరాహార దీక్షలను ప్రారంభించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ, కె.శ్రీనివాస్ మాట్లాడుతూ దోసపాడు పేదలు, దళితులు పది నెలల నుండి అసైన్డ్, సీలింగ్, గయాళ భూములు పంచాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పోరాడుతున్నారన్నారు. 25 ఏళ్ల నుండి స్థానికేతర భూస్వాములు దౌర్జన్యంగా, అన్యాయంగా బలవంతంగా పేదల భూములను లాక్కొని దర్జాగా అనుభవిస్తున్న వారిపై ఎలాంటి చర్యలూ తీసుకోకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. ప్రభుత్వం తక్షణం దోసపాడు భూములపై 144, 145 సెక్షన్లు ఎత్తివేయాలని కోరారు. భూములు అన్యాక్రాంతం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఆక్రమణదారులపై ఎస్‌సి, ఎస్‌టి నిరోధక చట్ట ప్రకారం కేసు కట్టినప్పటికీ నేటికీ అరెస్ట్ చేయకపోవడం సిగ్గుచేటన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను నవరత్నాలుగా ప్రకటించిందని దీనిలో భూమి లేకపోవడం అన్యాయమన్నారు. 25 ఏళ్లుగా పేదల భూములను విజయవాడకు చెందిన దేవినేని బాజీప్రసాద్ ఆయన కుమారుడు చందు, బీహార్‌కు చెందిన కుమార్ పప్పుసింగ్ ఆక్రమించుకుంటే ఏ చట్టాలూ వర్తించవా అని ప్రశ్నించారు. పేదల భూముల సర్వే నంబర్లు ఆధారంగా 208, 213, 214, 216, 225, 226,227 231లో సుమారు 150 ఎకరాల భూమి 1973 ముందు ప్రభుత్వం అసైన్డ్ చేసి పేదలకు ఇచ్చిందని తెలిపారు. అలాంటి భూములను నేడు భూస్వాములు ఆక్రమించుకుని దర్జాగా అనుభవిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినట్లుగా అసైన్డ్, సీలింగ్ భూములను పేదలకు ఇవ్వాలని కోరారు. ఈ రిలే నిరాహార దీక్షలో పి.గంగాధర్, సిహెచ్.లలిత, గోరింక శిరీష, దేవకృపామణి, కమలకుమారి, జి.సౌదామణి, పి.ఆనందరావు, డి.నాగేంద్ర, కె.వినోద్, జి.లక్ష్మి, కుమారి పాల్గొన్నారు.



రెండో రోజు దీక్షలను ప్రారంభిస్తున్న శ్రీనివాస్

గిరిజన చట్టాలను చిత్తశుద్ధితో అమలు చేయాలి

గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ధర్ముల రమేష్

ప్రజాశక్తి - కుక్కునూరు

ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన చట్టాలను ప్రభుత్వం చిత్తశుద్ధితో పకడ్బందీగా అమలు చేయాలని గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ధర్ముల రమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆ సంఘం మండల నాలుగో మహాసభ ఇరకం నాగేశ్వరరావు అధ్యక్షతన రావికుంటలోని సున్నం రాజయ్య నగర్‌లో జరిగింది. తొలుత గిరిజన సంఘం జెండాను పట్ల లక్ష్మయ్య ఆవిష్కరించారు. మండల మహాసభలో ధర్ముల రమేష్ మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ఐదో షెడ్యూల్ హక్కుల రద్దుకోసం బిజెపి ప్రభుత్వం కుట్ర పన్నుతున్నదన్నారు. 370ఆర్టికల్ రద్దుచేసిన కేంద్ర ప్రభుత్వం నేడు ఐదో షెడ్యూల్ వైపు దృష్టి సారించిందని, ఇప్పటికే ఐదో షెడ్యూల్‌లో ప్రయోజనం పొందుతున్న స్థానిక గిరిజనులకు జిఒ-మూడును తీసుకొచ్చి గిరిజనులకు తీరని అన్యాయం చేసిన బిజెపి 1/70 చట్టాన్ని నీరుగార్చే ప్రయత్నం చేస్తుందన్నారు. గిరిజన చట్టాల జోలికొస్తే సహించేది లేదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు హక్కుపత్రాలు ఇవ్వాలని, పోలవరం ప్రాజెక్టు వల్ల సర్వం కోల్పోతున్న గిరిజనుల పోడు భూములకు పరిహారం చెల్లించాలని, గిరిజన నిర్వాసితులకు ఇంటి, పునరావాస పరిహారం చెల్లించాలని, గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం గిరిజన సంఘం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యదర్శిగా పట్లా లక్ష్మయ్య, అధ్యక్షులుగా శ్యామల, లక్ష్మణరావుతో పాటు తొమ్మిది మంది సభ్యులతో కమిటీని ఎన్నుకున్నారు. ఈ మహాసభలో గిరిజన సంఘం నాయకులు ఇరకం రవి, దేవయ్య, ఎర్రయ్య, పుల్లయ్య, రాముడు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యర్రంశెట్టి నాగేంద్రరావు, సిఐటియు జిల్లా నాయకులు మడివి దుర్గారావు, సాయికిరణ్, డివైఎఫ్ఐ నాయకులు పి.రమేష్ పాల్గొన్నారు.

సకాలంలో సేవలందించడమే ఇండియన్ బ్యాంక్ ధ్యేయం

ప్రజాశక్తి - మండవల్లి

ఖాతాదారులకు సకాలంలో సేవలందించడమే ధ్యేయంగా ఇండియన్ బ్యాంక్ పని చేస్తుందని మండవల్లి బ్రాంచి మేనేజర్ బొంతు దుర్గారావు అన్నారు. ఇండియన్ బ్యాంక్ ద్వారా ఖాతాదారులకు, ప్రజలకు అందించాల్సిన సేవలపై బ్యాంకు మిత్రలకు శుక్రవారం ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యవారి రుద్రవరం, భైరవపట్నం, ఆనందపురం, గన్నవరం, పెరికేగూడెం గ్రామాల్లోని ప్రజలకు బ్యాంకు సేవలను మరింత చేరువ చేసే విధంగా బ్యాంకు మిత్ర సర్వీస్ పాయింట్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఖాతాదారులు బ్యాంకు వద్దకు వచ్చి సమయాన్ని వృధా చేసుకోకుండా బ్యాంక్ మిత్ర సర్వీస్ పాయింట్లు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. అంతేకాకుండా సెలవు రోజుల్లో కూడా ఉదయం ఎనిమిది గంటల నుంచి రాత్రి ఎనిమిది గంటల వరకూ నగదు జమలు, ఉపసంహరణలు చేసుకోవచ్చన్నారు. అనంతరం బ్యాంకు మిత్ర ఫోన్ నెంబర్ కలిగిన ఫ్లెక్స్ బ్యానర్‌ను బ్యాంకు వద్ద ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మిత్రలు జాన్సీ రాణి, సిహెచ్.కళ్యాణి, జాస్మిన్ మహాలక్ష్మి పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ విధానాలు సహకార వ్యవస్థకు విఘాతాలు

ప్రజాశక్తి - నూజివీడు

కేంద్ర ప్రభుత్వ విధానాలతో గ్రామీణ రైతాంగానికి వెన్నుముకగా పనిచేస్తున్న సహకార సంఘాల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతోందని ఎపి ప్యాక్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నీలం నాగేశ్వరరావు అన్నారు. నూజివీడులో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్ర సహకార బ్యాంకు పరిధిలో 13 జిల్లా సహకార కేంద్ర బ్యాంకులు, 418 బ్రాంచిలకు అనుబంధంగా 1992 పిఎసిఎస్‌లు పని చేస్తున్నాయన్నారు. దాదాపు 70 లక్షల మంది రైతులు సభ్యత్వం కలిగి 18 లక్షల మందికి సేవ చేస్తున్నాయని తెలిపారు. ప్రపంచంలో అతిపెద్ద 16 బ్యాంకుల్లో ఒకటైన సిలికాన్ వ్యాలీ బ్యాంకు దివాళా తీయటం, హిడెన్ బర్గ్ నివేదిక ప్రకారం రూ.14 లక్షల కోట్ల కుంభకోణం వంటి అతిపెద్ద ఆర్థిక నష్టం భారతదేశ ఆర్థిక మూలాలపై పడిందన్నారు. ఆ నష్టాలను పూడ్చుకునే దిద్దుబాటు చర్యల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సంస్థ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెపో రేటు పెంచుకునే దిశలో చర్యలు చేపట్టారన్నారు. మూలిగే నక్క మీద తాటికాయ పడినట్లు రాష్ట్ర వ్యాప్తంగా రూ.17,500 కోట్లతో తలపెట్టిన మల్టీ పర్పస్ ఫెసిలిటీ సెంటర్ల గొడౌన్ల నిర్మాణం వంటి విధానాలు సహకార వ్యవస్థకు మరణ శాసనంగా మారిందని నీలం తెలిపారు.

సిఎం జగన్ పర్యటనను అడ్డుకుంటాం : మాలమహాసేన

ప్రజాశక్తి - ఏలూరు టౌన్

ఈ నెల 25న దెందులూరులో జరిగే సిఎం జగన్ పర్యటనను అడ్డుకుంటామని మాల మహాసేన జాతీయ అధ్యక్షులు ఎ.రవికుమార్ తెలిపారు. జగన్ గో బ్యాక్ అంటూ కలెక్టరేట్‌ను శుక్రవారం రవికుమార్ ఆధ్వర్యంలో ముట్టడించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ తమ హక్కుల కోసం ఒక్క ఎంఎల్‌ఎ కూడా మాట్లాడకపోవడం దారుణమన్నారు. ఈ నేపథ్యంలో జగన్ పర్యటనను అడ్డుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహాసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గుండె వ్యాధితో చిన్నారి మృతి

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

గుండె సంబంధిత సమస్యతో తొమ్మిదేళ్ల చిన్నారి మృతి చెందిన సంఘటన మండలంలోని శ్రీనివాసపురంలో చోటుచేసు కుంది. శుక్రవారం ఉదయం గుండె నొప్పి వస్తుందని ఒక్కసారిగా కుప్పకూలి ప్రాణాలు విడిచింది. బంధువులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన తోట శ్రీను, రాధ దంపతుల కుమార్తె పవిత్ర(9) జంగారెడ్డిగూడెం ప్రతిభ పాఠశాలలో మూడో తరగతి చదువుతుంది. గత కొంతకాలంగా పవిత్రకు గుండె సంబంధిత సమస్య ఉందని తెలుసుకున్న తల్లిదండ్రులు హైదరాబాద్‌లో వైద్యం చేయించారు. అలాగే నిత్యం మందులు వాడుతున్నారు. ఈ తరుణంలో గుండె దగ్గర నొప్పిగా ఉందని బాధపడుతూ ఒక్కసారిగా కుప్పకూలింది. అల్లారు ముద్దుగా తిరిగే చిన్నారి కళ్లెదుటే మృతి చెందడంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.



పవిత్ర (ఫైల్‌ఫొటో)

సిఎం నిర్ణయం హర్షణీయం

టి.నరసాపురం : దళిత క్రైస్తవులను ఎస్‌సి జాబితాలో చేర్చాలని అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టడం హర్షణీయమని అంబేద్కర్ ఇండియన్ మిషన్ నాయకులు అన్నారు. దళితుల కోసం అంబేద్కర్ ఇండియన్ మిషన్ చేస్తున్న పోరాటంలో దళిత క్రైస్తవులను ఎస్‌సిలుగా గుర్తించాలనే అంశం కీలకమన్నారు. రానున్న కాలంలో దళితవాడను ప్రత్యేక పంచాయతీలుగా గుర్తించాలని, దళితులకు హామీ లేని రుణాలు ఇవ్వాలని కోరారు.

వృద్ధులకు కంటి పరీక్షలు

ప్రజాశక్తి - భీమడోలు

వైఎస్ఆర్ కంటి వెలుగు పథకపు సేవలను అర్హులైన వారు వినియోగించుకోవాలని స్వచ్ఛంద సంస్థ భీమడోలు కు చెందిన చైతన్య యువజన సంఘం అధ్యక్షులు డాక్టర్ పి మాన్‌సింగ్ కోరారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో భీమడోలు గ్రామంలోని అర్జావారిగూడెం అవాస ప్రాంతంలో ఏర్పాటుచేసిన వైఎస్ఆర్ కంటి వెలుగు శిబిరాన్ని ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 60 ఏళ్ళ పైబడిన వారికి శిబిరంలో ఉచిత నేత్ర వైద్య పరీక్షలు చేస్తారన్నారు. అవసరమైన వారికి కళ్లజోళ్లు ఉచితంగా అందిస్తారని తెలిపారు. శస్త్ర చికిత్సలు అవసరమైన వారికి ప్రభుత్వ వైద్యశాలలో ఉచితంగా చేస్తారన్నారు.

గర్భిణులు పోషకాహారం తీసుకోవాలి

ప్రజాశక్తి - ముసునూరు

గర్భిణులు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శ్రీలక్ష్మి అన్నారు. మండలంలోని ముసునూరు, చింతలవల్లి, గోపవరం, చెక్కపల్లి, లోపూడి, కాట్రేనిపాడు అంగన్‌వాడి సెంటర్లో శుక్రవారం బాలింతలకు, గర్భిణులకు అందించే పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, ఆయాలు, గర్భిణుల, బాలింతలు పాల్గొన్నారు.

మండవల్లి : మండలంలోని లోకుమూడి, చావలపాడు అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహార పక్వాడ పక్షోత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చావలపాడు సర్పంచి తలారి ధనలక్ష్మి అన్నిబాబు పాల్గొన్నారు. అనంతరం సూపర్‌వైజర్ కల్పవల్లి గర్భిణులకు సీమంతాలను చేశారు.

ఘనంగా ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం

ప్రజాశక్తి - ఏలూరు

ప్రపంచ క్షయ వ్యాధి(టిబి) నివారణ దినోత్సవం సందర్భంగా ఏలూరు బోధనాసుపత్రి ప్రాంగణంలో ఉన్న ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాలులో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా రెడ్‌క్రాస్ ఛైర్మన్ బివి.కృష్ణారెడ్డి 15 మంది క్షయ వ్యాధి రోగులకు నెలకు సరిపడ పౌష్టికాహారం కిట్లులను అందించారు. తొలుత ప్రభుత్వ బోధనా ఆసుపత్రి నుంచి ఫైర్‌స్టేషన్ మీదుగా నిర్వహించిన క్షయ వ్యాధి అవగాహన ర్యాలీలో రెడ్ క్రాస్ ఎఎన్ఎం విద్యార్థినులు, రెడ్‌క్రాస్ సిబ్బందితో కలిసి పాల్గొన్నారు.

నూజివీడు : పట్టణంలోని ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ప్రపంచ క్షయ నివారణ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఒ డి.ఆశాజ్యోతి మాట్లాడుతూ క్షయ నివారణ కోసం పోషణ యోజన పథకం కింద ఫుడ్ బ్యాగ్స్ అందిస్తున్నట్లు తెలిపారు. ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆర్.నరేంద్రసింగ్ మాట్లాడుతూ ప్రభుత్వం, వైద్యుల సూచనల మేరకు క్షయ నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ఆగిరిపల్లి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జగన్మోహనరావు మాట్లాడుతూ క్షయ నివారణకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆధునిక మిషన్ అందుబాటులో ఉంచినట్లుగా తెలిపారు.

భీమడోలు : క్షయ వ్యాధి రహిత సమాజ స్థాపనకు ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలు సద్వినియోగం చేసుకోవాలని భీమడోలు సామాజిక ఆరోగ్య కేంద్రం మాజీ పర్యవేక్షకులు డాక్టర్ వి.రవిపాల్ కోరారు. స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో భీమడోలు టిబి యూనిట్‌కి పర్యవేక్షకులు మనోజ్‌కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం నిర్వహించారు. పురవీధుల్లో వైద్య సిబ్బంది ప్ల కార్డులు ధరించి ప్రదర్శనలు చేశారు.అనంతరం తిరుమలంపాలెంకు చెందిన దాత మిడత వెంకటరత్నం 15 మంది టిబి రోగులకు టిబి ముక్తి భారత్ అభియాఅన్ పోషణ పథకం కింద సమకూర్చిన పౌష్టి కాహారాన్ని అందించారు.

మినుము పంటలో చీడపీడలను నివారించాలి

ప్రజాశక్తి - మండవల్లి

నినుము పంటను ఆశించే చీడపీడలను నివారించుకుంటేనే పంట ఆశాజనకంగా ఉంటుందని మండవల్లి వ్యవసాయ సంచాలకురాలు జి.వెంకటమణి తెలిపారు. మండలంలోని పెరికేగూడెంలో శుక్రవారం పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె రైతులకు పలు సూచనలు చేశారు.

వింజరంలో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - పోలవరం

ప్రమాదాల బారిన పడిన వారికి రక్తదానం చేసి ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడాలని వింజరం గ్రామ సర్పంచి కె.వెంకటలక్ష్మి అన్నారు. ఏజెన్సీలో ఐదు మండలాల ప్రజలు రక్తహీనతతో బాధపడుతున్న నేపథ్యంలో వింజరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద శుక్రవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. వైద్యులు కె.మురళీధర్, కె.వాసు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో పోలవరం మండలానికి చెందిన 50 మంది రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు.

నేటి నుంచి టీకాలు

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరిగా వేయాలని పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ సాయి బుచ్చారావు తెలిపారు. మూడు నెలలు వయసు దాటి పాడి పశువుల వరకు మార్చి 25 నుంచి ఏప్రిల్ 24 వరకు టీకా వేయనున్నట్లు తెలిపారు. పశువులు అనేక రకాల గడ్డి తినడం వల్ల గొంతు వాపు, చిటుక రోగం అనే వ్యాధి సంక్రమించి పశువు చనిపోయే అవకాశం ఉందన్నారు. ప్రతి రైతు కూడా తమ పశువులకు టీకా వేయించాలని సూచించారు.

టాలెంట్ టెస్ట్‌లో విజేతలకు నగదు బహుమతులు

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

స్థానిక రామచంద్ర విద్యాసంస్థలు నిర్వహించిన టాలెంట్ పరీక్షలో విజేతలకు నగదు బహుమతి అందించారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు రామచంద్ర విద్యాసంస్థల ఆధ్వర్యంలో శుక్రవారం టాలెంట్ టెస్ట్ నిర్వహించి 18 మందికి నగదు బహుమతులను అందించారు. పాఠశాలకు ఐదు కుర్చీలు అందించారు.

15 రోజుల్లోగా మొక్కలు నాటాలి

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

ఉపాధి హామీ చట్టంలో రోడ్లకు ఇరువైపులా నాటేందుకు రికార్డులో చూపించిన మొక్కలను 15 రోజుల్లోగా నాటాలని, లేకపోతే వాటిపై తిరిగి రుసుం చెల్లించెల చర్యలు తీసుకోవాలని ప్రెసైడింగ్ అధికారి కొన్ని చోట్ల నేమ్ బోర్డ్లు ఏర్పాటు చేయాలని సిబ్బందికి సూచించారు. మొత్తం రూ.1,35,700 రికవరీ రాసినట్లు తెలిపారు.స.పురుషోత్తం సిబ్బందిని హెచ్చరించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన ఉపాధి హామీ సామాజిక తనిఖీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా జరిగిన ఉపాధి హామీ చట్టంలో ఉద్యానవనానికి సంబంధించి పలుచోట్ల మొక్కలు నాటినట్లు ఆడిట్‌లో తేలిందన్నారు. ఆ మొక్కలను సంబంధిత ప్రదేశాల్లో నాటాలన్నారు. జీలుగుమిల్లి పంచాయతి పరిధిలో పనికి రాకపోయినా మాస్తర్లు వేసినట్లు ఆడిట్‌లో తేలినట్లు తెలిపారు. ఉపాధి హామీ సిబ్బంది పనులను పారదర్శకంగా చేయాలన్నారు. సిబ్బంది అవినీతికి పాల్పడితే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎపి డి ప్రఫుల్, ఎస్ఆర్‌పి టి.వెంకటేశ్వరరావు, ఎంపిపి కోర్స పోసమ్మ, జెడ్‌పిటిసి సభ్యులు వసంతరావు, ఎంపిటిసి సభ్యులు సున్నం సురేష్, ఎపిఒ జాన్‌వెస్లీ పాల్గొన్నారు.

పాస్‌పోర్టు పోయినది

YADLA NALINI KUMARI అనునాకు విశాఖపట్నం పాస్‌పోర్టు కార్యాలయం అధికారులు ది. 25-10-2022న W5294175 నెంబరు గల పాస్‌పోర్టు మంజూరు చేసారు. అంతర్వేది గ్రామం నుండి నరసాపురం పట్టణంలోని మా బంధువుల ఇంటికి వెళ్ళిన సందర్భంలో సదరు పాస్‌పోర్టు జిరాక్స్ కాపీలు తీయించుకునేందుకు మెయిన్‌రోడ్డుకు వెళ్ళినపుడు నా ఒరిజినల్ పాస్‌పోర్టు పోయినది. గాన నా పాస్‌పోర్టు ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది చిరునామాకు అందించగలరని కోరుతున్నానను.

YADLA NALINI KUMARI
W/o. Yadla Syam Babu
D.No. 2-20/1, Antharvedi Deva Stanam,
Antervedi Sakhinetipalli Mandal,
Dr.B.R.Ambedkar Konaseema Dist

CHANGE OF NAME

I, ANDEY MANGA TAYARU W/o. Andey Narayana Rao, D.No. 9-30, Andeyvari Meraka, Perupalem, Mogaltur Mandal, W.G.Dt, A.P. I have changed my name from ANDE MANGA TAYARU(Old Name) to ANDEY MANGA TAYARU (new name). Hence after all my documents and correspondence will be countinue with my name ANDEY MANGA TAYARU

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - ఆగిరిపల్లి



ఆర్థిక సాయం అందిస్తున్న ఆర్యవైశ్య ప్రముఖులు

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గ్రంధి సుబ్రహ్మణ్యం కుటుంబానికి మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో రూ.1.2 లక్షలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య ప్రముఖులు తవ్వా మురళీ మాట్లాడుతూ బాధిత కుటుంబానికి ఒక సంవత్సరం పాటు నెలకు ఒక బియ్యంకట్ట అందిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు యండూరు నరసింహ, మడుపల్లి గోపాలకృష్ణ, యండూరు ప్రణీత్, శ్రీనివాసరావు, శ్రీనివాసరావు, ముక్తేశ్వరరావు, కిరణ్ పాల్గొన్నారు.

టిడిపి నేతల హర్షం

ప్రజాశక్తి - పోలవరం

పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో ప్రజలు సరైన తీర్పు ఇచ్చారని టిడిపి సీనియర్ నాయకులు కుంచే దొరబాబు అన్నారు. పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల ఫలితాల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం స్థానిక ఏటిగట్టు సెంటర్‌లో చంద్రబాబు నాయుడు నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. స్థానిక టిడిపి కార్యాలయం వద్ద కేక్ కట్ చేశారు.

చింతలపూడి : ఎంఎల్ఎ కోటాలో జరిగిన ఎంఎల్‌సి ఎలక్షన్‌లో పంచుమర్తి అనురాధ విజయం సాధించడంపై స్థానిక ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద టిడిపి ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి, స్వీట్లు పంచి, కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎఎంసి ఛైర్మన్ జగ్గవరపు ముత్తారెడ్డి మాట్లాడారు.


చాట్రాయి : టిడిపి నేతలు చాట్రాయి మెయిన్ రోడ్డులో టపాసులు కాల్చి స్వీట్లు పంచి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధి మందపాటి బసవరెడ్డి మాట్లాడారు.

టి.నరసాపురం : మండల కేంద్రమైన టి.నరసాపురం ప్రధాన సెంటర్‌లో ఎన్‌టిఆర్ చిత్రపటానికి టిడిపి నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం టిడిపి జెండా ఆవిష్కరించి, టపాసులు కాల్చి, కేకు కట్ చేశారు.

నూజివీడు : జగన్ పాలనపై రాష్ట్ర ప్రజలే కాకుండా అధికార పార్టీ ఎంఎల్ఎలు కూడా విరక్తి చెందారని టిడిపి నూజివీడు నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎంఎల్ఎ ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఆయన నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ జగన్‌పై ఉన్న వ్యతిరేకత ఎంఎల్‌సి ఎన్నికల్లో కనిపించిందన్నారు.

అనారోగ్య బాధితునికి రామారావు సాయం

జంగారెడ్డిగూడెం : గత మూడేళ్లుగా పక్షవాతం, గుండె జబ్బుతో బాధ పడుతున్న అనారోగ్య బాధితునికి నారా లోకేష్ సేవ సమితి అధ్యక్షులు, టిడిపి ఎస్‌సి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుమర్తి రామారావు సాయం అందించి ఔదార్యం చాటుకున్నారు. మండలంలోని జొన్నవారి గుడెంలో టిడిపి సీనియర్ కార్యకర్త బొంతు ప్రభాకర్ అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఆ కుటుంబానికి ఆకుమర్తి రామారావు రూ.పది వేల ఆర్థిక సాయం అందించారు.



ఆర్థిక సాయం అందిస్తున్న రామారావు

నేరాలు - ఘోరాలు

పిడుగుపాటుకు వృద్ధురాలు మృతి

ముదినేపల్లి : పిడుగు పాటుకు వృద్ధురాలు మృతి చెందిన సంఘటన మండలంలోని పెదపాలపర్రులో గురువారం సాయంత్రం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని వడాలికి చెందిన 30 మంది కూలీలు మినుము తీత తీసేందుకు గురువారం పెదపాలపర్రు గ్రామం వెళ్లారు. సాయంత్రం 3.30 గంటల సమయంలో భీకర గాలి, వానా రావడంతో కూలీలు పని ఆపేసి ఇంటికి బయలుదేరారు. ఈ క్రమంలో చలపాటి సుబ్బరావమ్మ (60)పై పిడుగు పడింది. దీంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలికి భర్త, వివాహితులైన ఇద్దరు పిల్లలు ఉన్నారు. సుబ్బరావమ్మ అంత్యక్రియలు శుక్రవారం నిర్వహించారు.

కడుపునొప్పి తాళలేక వ్యక్తి ఆత్మహత్య

టి.నరసాపురం : కడుపునొప్పి తాళలేక వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని తిరుమలదేవిపేటలో శుక్రవారం వెలుగు చూసింది. ఈ ఘటనపై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని వెలగపాడు పంచాయతీలోని వీంభద్రవరం గ్రామానికి చెందిన నైనారపు బ్రహ్మయ్య (52)తరచూ కడుపు నొప్పితో బాధపడుతుండేవాడు. ఈ క్రమంలో గురువారం సాయంత్రం కడుపునొప్పి తీవ్రంగా రావడంతో తిరుమలదేవిపేట గ్రామంలో అతను పని చేస్తున్న రైతు పొలంలో ఉరేవేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుని కుమారుడు నైనారపు చందు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కె.సతీష్‌కుమార్ తెలిపారు.

గుర్తు తెలీని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

భీమడోలు : మండలంలోని కురెళ్లగూడెం వద్ద జాతీయ రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీకొని గుర్తు తెలీని వ్యక్తి మృతి చెందాడని భీమడోలు ఎస్ఐ చావా సురేష్ తెలిపారు. మృతునికి 45 నుంచి 50 సంవత్సరాల మధ్య వయస్సు, ఐదున్నర అడుగుల ఎత్తుగల, ఒంటిపై తెలుపు రంగు లుంగీ, చొక్కా ఉన్నాయని తెలిపారు. మృతదేహాన్ని ఏలూరు ప్రభుత్వ వైద్యశాలలోని మార్చురీకి తరలించారు. వివరాలు తెలిసినవారు తమకు తెలపాలని కోరారు.

In The Court Of The Senior Civil Judge :: Tanuku

F.D.I.A.No. 209/2020
in O.S.No. 259/2014

Between:
M/s. UCO Bank, Attili, Rep. by its Branch Manager, Attili.
...Plaintiff /Petitioner
AND
Inti Kumara Sanjeevaiah and Others
...Respondents /Defendants

TO: Katta Maryratnam, W/o. Darapureddy Nageswararao, Age 60, D.No. 4-42, Kalipatnam, Mogailthuru, NSPJCJC.

పిటీషనరు తరుపున వేయించిన ప్రకటన

ఇందుమూలముగా 3వ రెస్పాండెంటుకు తెలియజేయునది ఏమనగా, పై నెంబరు పిటీషనులో మీకు సమన్లు కోర్టు ద్వారా పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున **ది.29-03-2023వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, లాయరు గారి ద్వారా గాని హాజరై అభ్యంతరములు తెలుపుకొనవలెను.** లేని ఎడల మీ పరోక్షంలో పిటీషను విచారణ చేసి తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

G.VEERREDDY
Tanuku, 20-3-23. Advocate for Petitioner, Tanuku. Cell: 94406 07793

మహారాజశ్రీ మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి, ఏలూరు

I.A. No. 329/2019
O.S. No. 197/2014

Between:
M/s. Coastal Local Area Bank Ltd., Rep. by its Manager, R.R.Pet, Eluru.
...Petitioner/ Plaintiff
AND
1) Gutta Vijaya Aditya Pavan Kumar
2) Undavalli Ramu
3) Smt. Boppana Aditya Kumar (died)
4) M/s. A.P. Co-operative Oil Seed Growers Federation Ltd., Rep. by Divisional Officer, Eluru
5) Nelluri Srinivasa Rao
6) Smt. Boppana Ammani

పై నెంబరు గల దావాలో ప్రతివాదులు 1, 5, 6 లకు నోటీసులు అమలు నిమిత్తం ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ పుచ్చుకొనక కాలయాపన చేయుచున్నందున పై నెంబరు గల దావాలో సదరు కోర్టు వారు 1, 5, 6 ప్రతివాదులకు నోటీసులు అమలు నిమిత్తం పేపరు పబ్లికేషనుకు ఆర్డరు వేసియున్నారు. **ది. 20-04-2023వ తేదీ ఉదయం 10.30 గం॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరు అయి మీ వాదనలు తెలియపరచుకొనగలరు. లేనియెడల మిమ్ములను Exparte చేసి దావాను మీ పరోక్షమున తీర్మానించబడును.

నరుకుళ్ళ కృష్ణమూర్తి
నక్కా మదన మోహన నాగరాజు
మల్లిడి ప్రభాకరరెడ్డి
ఏలూరు అడ్వకేట్స్, ఏలూరు
తేది:23-3-23 సెల్: 9848107518

మహారాజశ్రీ అదనపు సీనియర్ సివిల్ జడ్జి, ఏలూరు వారి కోర్టులో

I.A. No. 340/2022, I.A. No. 341/2022
I.A. No. 342/2022 in O.S. No. 295/2017

Between:
సామంతుల రమేష్‌బాబు (died) మరియు వగైరాలు
-పిటీషనర్లు/వాదులు
మరియు
గంగాడ ఉమామహేశ్వరరావు మరియు వగైరాలు
-రెస్పాండెంట్లు/ప్రతివాదులు

పై నెంబరు దావాలో పిటీషనర్లు/ వాదులుకు రావలసిన మార్ట్‌గేజ్ సొమ్ము రూ. 9,66,333/-లు వడ్డీతో సహా డిక్రీ ఇప్పించమని ప్రతివాదులపై దాఖలు చేసినారు. సదరు దావాలో 4వ ప్రతివాది అయిన శ్రీమతి మచ్చా ఈశ్వర కనకలక్ష్మి గారు చనిపోవుట వలన వారి వారసులైన మచ్చా సేమ్యుశ్రీను పార్టీ చేర్పించమని LR పిటిషనరు దాఖలు చేయుటలో జరిగిన ఆలస్యము 2379 రోజులు, LR abatement పిటీషను మరియు LR పిటీషన్లు పిటీషనర్లు/ వాదులు దాఖలు చేసియున్నారు. దీనిపై 4వ ప్రతివాది వారసురాలైన మచ్చా సేమ్యుశ్రీ, D/o. లేటు నాగబాబు, D/o. లేటు మచ్చా ఈశ్వర కనకలక్ష్మి, సదరు LR మైనరు అగుట వలన ఆమె నేచురల్ గార్డియన్ అయిన గంగాడ ఉమా మహేశ్వరరావు, S/o. లేటు రాఘవరావు, డో.నెం. 20E-11-16, గాంధీనగరం, లాకేటివారి వీధి, ఏలూరు, ఏలూరు జిల్లా, ఎ.పి., అనువారలకు ఎటువంటి అభ్యంతరములు ఉన్న ఎడల **ది. 31-3-2023వ తేదీన ఉదయం 10 గంటల 30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, న్యాయవాది ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనిఎడల మీకు పరోక్షముగా తీర్మానించబడును.

పవన్‌కుమార్ అట్లూరి, న్యాయవాది
బాలాజీనగర్, కండ్రికగూడెం, ఏలూరు
ఏలూరు ఏలూరు జిల్లా, ఎ.పి.
తేది:22-3-2023 సెల్: 9848837162

పురపాలక సంఘ కార్యాలయము - తణుకు

ఆర్.ఓ.సి.నెం. 147/2017-ఎ1 తేది. 23-03-2023

తణుకు పురపాలక సంఘము

2023-2024వ సంవత్సరములో రోడ్డు మార్జిన్లు రోజు వారి మార్కెట్లు, ఆదివారం మార్కెట్టులలో ఆశీలు వసూలు చేసుకొను ఐదవ బహిరంగ వేలం నోటీసు

తణుకు పురపాలక సంఘ ఏరియాలోని రోడ్డు మార్జిన్లు రోజు వారి మార్కెట్టు, ఆదివారం మార్కెట్టు మరియు కొత్తగా విలీనమైన పైడిపర్రు, వెంకట్రాయపురం, వీరభద్రపురంతో కలిపి 2023-2024 సంవత్సరమునకు ఆశీలు ఫీజులు వసూలు చేసుకొనే హక్కు గజిట్ నెం.21, ది.09-03-2017లోని షరతులు ప్రకారము ది.27-03-2023 తేదీ మంగళవారం ఉదయం 12:00 గంటలకు తణుకు పురపాలక సంఘ కార్యాలయము నందు శ్రీ కమిషనరు గారిచే గాని లేక వారి అనుమతి పొందిన ఇతర అధికారిచే గాని ఐదవ బహిరంగ వేలం నిర్వహించబడును. ఏకారణము చెప్పకనే పాటను ఆమోదించుట గాని లేక వాయిదా వేయుటకు గాని, లేక తిరస్కరించుటకు గాని, ఈ దిగువ సంతకముదారునికు పూర్తి అధికారము కలదు. బహిరంగ వేలంలో పాల్గొనదలచిన వారు పురపాలక సంఘమునకు ఎటువంటి బకాయిలు ఉండరాదు మరియు ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొనవలెను. మిగిలిన విషయములు, పాట షరతులు పురపాలక సంఘములో ఆఫీసు పని దినములలో అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం	పాట వివరములు	పాట సమయములో చేయవలసిన ధరావత్తు	పాట సమయములో చెల్లించవలసిన స్టాంపు డ్యూటి డిపాజిట్టు	దాఖలు చేయవలసిన సాల్వెన్సీ మొత్తము
1	రోడ్డు మార్జిన్లు రోజు వారి మార్కెట్టు, ఆదివారపు సంత మరియు మార్కెట్టు నందు 2023-24 సంవత్సరమునకు ఆశీలు వసూలు చేసుకొనే హక్కు	రూ.5,00,000/-	రూ.1,50,000/-	రూ.5,00,000/-

కేంద్ర ప్రభుత్వ జి.ఎస్.టి. నోటిఫికేషన్ నం.12/2015 ది.28-05-2017 ప్రకారము మార్కెట్టు పాట విలువపై 18% జి.ఎస్.టి. పాటదారుడే చెల్లించవలెను.

సం/- **కమీషనరు,** తణుకు పురపాలక సంఘము

గ్రామపంచాయతీ కార్యాలయము, సిద్దాపురం

టెండరు నోటీసు

ఓ.క. నెం. /2023 తేది.24-03-2023

పశ్చిమగోదావరి జిల్లా, ఆకివీడు మండలం, సిద్దాపురం గ్రామపంచాయితీకి 2023-2024 సంవత్సరమునకు ఈ క్రింది వివరించిన ప్రకారము ది. 01-4-2023 నుండి 31-3-2024 సంవత్సరము వరకు పంచాయతీ పనులు చేయుటకు మరియు సామానులు సప్లయి చేయుటకు ఈక్రింది వివరించిన ప్రకారము టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లను ది. 27-03-2023 సంవత్సరము తేదీన ఉదయం 11-00 గంటల వరకు స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం 12.00 గంటలకు టెండరుదారులు సమక్షంలో తెరువబడును. గాన ఆసక్తి గలవారు సదరు టెండర్లు వేసుకుని పోస్టు ఒక్కంటికి రూ. 50/-లు ధరావత్తు చెల్లించి సదరు టెండర్లలో సదరు టెండర్లలో పాల్గొనవలసినదిగా కోరడమైనది. మిగిలిన వివరములు కార్యాలయము పనిచేయు వేళయందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	వివరములు	ధరావత్తు
1	పారిశుద్ధ్య పనులు నిరన్వహణకు 3 పోస్టులు	రూ. 50/-లు
2	రక్షిత మంచినీటి సరఫరా పంపు ఆపరేటరు 2 పోస్టులు	రూ. 50/-లు
3	వీధి లైట్లు రిపేరు చేయువానికి 1 పోస్టు	రూ. 50/-లు
4	వాటర్ వర్క్స్ సామాన్లు	రూ. 50/-లు
5	ఆఫీసు స్వీపింగ్ చేయుటకు 1 పోస్టు	రూ. 50/-లు
6	పారిశుద్ధ్య ప్రజారోగ్య సామాన్లు	రూ. 50/-లు
7	వీధి లైట్స్ విడి భాగములు మరియు కొత్త సెట్స్	రూ. 50/-లు
8	స్టేషనరీ సామానులు సప్లయ్	రూ. 50/-లు

నోట్: గ్రామపంచాయితీ నగదు నిల్వలను బట్టి పేమెంట్లు ఇవ్వబడును.

ఆర్.రాజేష్, పంచాయితీ కార్యదర్శి
సిద్దాపురం, ఆకివీడు మండలం, పశ్చిమగోదావరి జిల్లా

గ్రామపంచాయతీ కార్యాలయము, కళింగగూడెం

టెండరు నోటీసు

ఓ.క. నెం. /2023 తేది.24-03-2023

పశ్చిమగోదావరి జిల్లా, ఆకివీడు మండలం, కళింగగూడెం గ్రామపంచాయితీకి 2023-2024 సంవత్సరమునకు ఈ క్రింది వివరించిన ప్రకారము ది. 01-4-2023 నుండి 31-3-2024 సంవత్సరము వరకు పంచాయతీ పనులు చేయుటకు మరియు సామానులు సప్లయి చేయుటకు ఈక్రింది వివరించిన ప్రకారము టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లను ది. 27-03-2023 సంవత్సరము తేదీన ఉదయం 11-00 గంటల వరకు స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం 12.00 గంటలకు టెండరుదారులు సమక్షంలో తెరువబడును. గాన ఆసక్తి గలవారు సదరు టెండర్లు వేసుకుని పోస్టు ఒక్కంటికి రూ. 50/-లు ధరావత్తు చెల్లించి సదరు టెండర్లలో సదరు టెండర్లలో పాల్గొనవలసినదిగా కోరడమైనది. మిగిలిన వివరములు కార్యాలయము పనిచేయు వేళయందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	వివరములు	ధరావత్తు
1	పారిశుద్ధ్య పనులు నిరన్వహణకు 1 పోస్టులు	రూ. 50/-లు
2	రక్షిత మంచినీటి సరఫరా పంపు ఆపరేటరు 1 పోస్టులు	రూ. 50/-లు
3	వీధి లైట్లు రిపేరు చేయువానికి 1 పోస్టు	రూ. 50/-లు
4	వాటర్ వర్క్స్ సామాన్లు	రూ. 50/-లు
5	ఆఫీసు స్వీపింగ్ చేయుటకు 1 పోస్టు	రూ. 50/-లు
6	పారిశుద్ధ్య ప్రజారోగ్య సామాన్లు	రూ. 50/-లు
7	వీధి లైట్స్ విడి భాగములు మరియు కొత్త సెట్స్	రూ. 50/-లు
8	స్టేషనరీ సామానులు సప్లయ్	రూ. 50/-లు

నోట్: గ్రామపంచాయితీ నగదు నిల్వలను బట్టి పేమెంట్లు ఇవ్వబడును.

బి.సతీష్ (ఇన్‌ఛార్జి), పంచాయితీ కార్యదర్శి
కళింగగూడెం, ఆకివీడు మండలం, పశ్చిమగోదావరి జిల్లా

గ్రామపంచాయతీ కార్యాలయము, చినకాపవరం

టెండరు నోటీసు

ఓ.క. నెం.5/2023 తేది.24-03-2023

పశ్చిమగోదావరి జిల్లా, ఆకివీడు మండలం, చినకాపవరం గ్రామపంచాయితీకి 2023-2024 సంవత్సరమునకు ఈ క్రింది వివరించిన ప్రకారము ది. 01-4-2023 నుండి 31-3-2024 సంవత్సరము వరకు పంచాయతీ పనులు చేయుటకు మరియు సామానులు సప్లయి చేయుటకు ఈక్రింది వివరించిన ప్రకారము టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లను ది. 27-03-2023 సంవత్సరము తేదీన ఉదయం 11-00 గంటల వరకు స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం 12.00 గంటలకు టెండరుదారులు సమక్షంలో తెరువబడును. గాన ఆసక్తి గలవారు సదరు టెండర్లు వేసుకుని పోస్టు ఒక్కంటికి రూ. 50/-లు ధరావత్తు చెల్లించి సదరు టెండర్లలో సదరు టెండర్లలో పాల్గొనవలసినదిగా కోరడమైనది. మిగిలిన వివరములు కార్యాలయము పనిచేయు వేళయందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	వివరములు	ధరావత్తు
1	పారిశుద్ధ్య పనులు నిరన్వహణకు 2 పోస్టులు	రూ. 50/-లు
2	రక్షిత మంచినీటి సరఫరా పంపు ఆపరేటరు 3 పోస్టులు	రూ. 50/-లు
3	వీధి లైట్లు రిపేరు చేయువానికి పోస్టు	రూ. 50/-లు
4	వాటర్ వర్క్స్ సామాన్లు	రూ. 50/-లు
5	ఆఫీసు స్వీపింగ్ చేయుటకు 2 పోస్టు	రూ. 50/-లు
6	పారిశుద్ధ్య ప్రజారోగ్య సామాన్లు	రూ. 50/-లు
7	వీధి లైట్స్ విడి భాగములు మరియు కొత్త సెట్స్	రూ. 50/-లు
8	స్టేషనరీ సామానులు సప్లయ్	రూ. 50/-లు

నోట్: గ్రామపంచాయితీ నగదు నిల్వలను బట్టి పేమెంట్లు ఇవ్వబడును.

గెడుతూరి నారాయణరావు, పంచాయితీ కార్యదర్శి
చినకాపవరం, ఆకివీడు మండలం, పశ్చిమగోదావరి జిల్లా

గ్రామపంచాయతీ కార్యాలయము, చినమిల్లిపాడు

టెండరు నోటీసు

ఓ.క. నెం. /2023 తేది.24-03-2023

పశ్చిమగోదావరి జిల్లా, ఆకివీడు మండలం, చినమిల్లిపాడు గ్రామపంచాయితీకి 2023-2024 సంవత్సరమునకు ఈ క్రింది వివరించిన ప్రకారము ది. 01-4-2023 నుండి 31-3-2024 సంవత్సరము వరకు పంచాయతీ పనులు చేయుటకు మరియు సామానులు సప్లయి చేయుటకు ఈక్రింది వివరించిన ప్రకారము టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లను ది. 27-03-2023 సంవత్సరము తేదీన ఉదయం 11-00 గంటల వరకు స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం 12.00 గంటలకు టెండరుదారులు సమక్షంలో తెరువబడును. గాన ఆసక్తి గలవారు సదరు టెండర్లు వేసుకుని పోస్టు ఒక్కంటికి రూ. 50/-లు ధరావత్తు చెల్లించి సదరు టెండర్లలో సదరు టెండర్లలో పాల్గొనవలసినదిగా కోరడమైనది. మిగిలిన వివరములు కార్యాలయము పనిచేయు వేళయందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	వివరములు	ధరావత్తు
1	పారిశుద్ధ్య పనులు నిరన్వహణకు 1 పోస్టులు	రూ. 50/-లు
2	రక్షిత మంచినీటి సరఫరా పంపు ఆపరేటరు 1 పోస్టులు	రూ. 50/-లు
3	వీధి లైట్లు రిపేరు చేయువానికి 1 పోస్టు	రూ. 50/-లు
4	వాటర్ వర్క్స్ సామాన్లు	రూ. 50/-లు
5	ఆఫీసు స్వీపింగ్ చేయుటకు 1 పోస్టు	రూ. 50/-లు
6	పారిశుద్ధ్య ప్రజారోగ్య సామాన్లు	రూ. 50/-లు
7	వీధి లైట్స్ విడి భాగములు మరియు కొత్త సెట్స్	రూ. 50/-లు
8	స్టేషనరీ సామానులు సప్లయ్	రూ. 50/-లు

నోట్: గ్రామపంచాయితీ నగదు నిల్వలను బట్టి పేమెంట్లు ఇవ్వబడును.

బి.సతీష్, పంచాయితీ కార్యదర్శి
చినమిల్లిపాడు, ఆకివీడు మండలం, పశ్చిమగోదావరి జిల్లా

గ్రామపంచాయతీ కార్యాలయము, పెదకాపవరం

టెండరు నోటీసు

ఓ.క. నెం.4/2023 తేది.24-03-2023

పశ్చిమగోదావరి జిల్లా, ఆకివీడు మండలం, పెదకాపవరం గ్రామపంచాయితీకి 2023-2024 సంవత్సరమునకు ఈ క్రింది వివరించిన ప్రకారము ది. 01-4-2023 నుండి 31-3-2024 సంవత్సరము వరకు పంచాయతీ పనులు చేయుటకు మరియు సామానులు సప్లయి చేయుటకు ఈక్రింది వివరించిన ప్రకారము టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లను ది. 27-03-2023 సంవత్సరము తేదీన ఉదయం 11-00 గంటల వరకు స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం 12.00 గంటలకు టెండరుదారులు సమక్షంలో తెరువబడును. గాన ఆసక్తి గలవారు సదరు టెండర్లు వేసుకుని పోస్టు ఒక్కంటికి రూ. 50/-లు ధరావత్తు చెల్లించి సదరు టెండర్లలో సదరు టెండర్లలో పాల్గొనవలసినదిగా కోరడమైనది. మిగిలిన వివరములు కార్యాలయము పనిచేయు వేళయందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	వివరములు	ధరావత్తు
1	పారిశుద్ధ్య పనులు నిరన్వహణకు 4 పోస్టులు	రూ. 50/-లు
2	రక్షిత మంచినీటి సరఫరా పంపు ఆపరేటరు 4 పోస్టులు	రూ. 50/-లు
3	వీధి లైట్లు రిపేరు చేయువానికి పోస్టు	రూ. 50/-లు
4	వాటర్ వర్క్స్ సామాన్లు	రూ. 50/-లు
5	ఆఫీసు స్వీపింగ్ చేయుటకు 1 పోస్టు	రూ. 50/-లు
6	పారిశుద్ధ్య ప్రజారోగ్య సామాన్లు	రూ. 50/-లు
7	వీధి లైట్స్ విడి భాగములు మరియు కొత్త సెట్స్	రూ. 50/-లు
8	స్టేషనరీ సామానులు సప్లయ్	రూ. 50/-లు

నోట్: గ్రామపంచాయితీ నగదు నిల్వలను బట్టి పేమెంట్లు ఇవ్వబడును.

శ్రీమతి బి.లక్ష్మి, పంచాయితీ కార్యదర్శి
పెదకాపవరం, ఆకివీడు మండలం, పశ్చిమగోదావరి జిల్లా

గ్రామపంచాయతీ కార్యాలయము, తరటావ

టెండరు నోటీసు

ఓ.క. నెం.4/2023 తేది.24-03-2023

పశ్చిమగోదావరి జిల్లా, ఆకివీడు మండలం, తరటావ గ్రామపంచాయితీకి 2023-2024 సంవత్సరమునకు ఈ క్రింది వివరించిన ప్రకారము ది. 01-4-2023 నుండి 31-3-2024 సంవత్సరము వరకు పంచాయతీ పనులు చేయుటకు మరియు సామానులు సప్లయి చేయుటకు ఈక్రింది వివరించిన ప్రకారము టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లను ది. 27-03-2023 సంవత్సరము తేదీన ఉదయం 11-00 గంటల వరకు స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం 12.00 గంటలకు టెండరుదారులు సమక్షంలో తెరువబడును. గాన ఆసక్తి గలవారు సదరు టెండర్లు వేసుకుని పోస్టు ఒక్కంటికి రూ. 50/-లు ధరావత్తు చెల్లించి సదరు టెండర్లలో సదరు టెండర్లలో పాల్గొనవలసినదిగా కోరడమైనది. మిగిలిన వివరములు కార్యాలయము పనిచేయు వేళయందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	వివరములు	ధరావత్తు
1	పారిశుద్ధ్య పనులు నిరన్వహణకు 2 పోస్టులు	రూ. 50/-లు
2	రక్షిత మంచినీటి సరఫరా పంపు ఆపరేటరు 1 పోస్టులు	రూ. 50/-లు
3	వీధి లైట్లు రిపేరు చేయువానికి 1 పోస్టు	రూ. 50/-లు
4	ఆఫీసు స్వీపింగ్ చేయుటకు 1 పోస్టు	రూ. 50/-లు
5	వాటర్ వర్క్స్ సామాన్లు	రూ. 50/-లు
6	పారిశుద్ధ్య ప్రజారోగ్య సామాన్లు	రూ. 50/-లు
7	వీధి లైట్స్ విడి భాగములు మరియు కొత్త సెట్స్	రూ. 50/-లు
8	స్టేషనరీ సామానులు సప్లయ్	రూ. 50/-లు

నోట్: గ్రామపంచాయితీ నగదు నిల్వలను బట్టి పేమెంట్లు ఇవ్వబడును.

ఎం.పవన్‌కుమార్, పంచాయితీ కార్యదర్శి
తరటావ, ఆకివీడు మండలం, పశ్చిమగోదావరి జిల్లా

గ్రామపంచాయతీ కార్యాలయము, అప్పారావుపేట

టెండరు నోటీసు

ఓ.క. నెం.4/2023 తేది.24-03-2023

పశ్చిమగోదావరి జిల్లా, ఆకివీడు మండలం, అప్పారావుపేట గ్రామపంచాయితీకి 2023-2024 సంవత్సరమునకు ఈ క్రింది వివరించిన ప్రకారము ది. 01-4-2023 నుండి 31-3-2024 సంవత్సరము వరకు పంచాయతీ పనులు చేయుటకు మరియు సామానులు సప్లయి చేయుటకు ఈక్రింది వివరించిన ప్రకారము టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లను ది. 27-03-2023 సంవత్సరము తేదీన ఉదయం 11-00 గంటల వరకు స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం 12.00 గంటలకు టెండరుదారులు సమక్షంలో తెరువబడును. గాన ఆసక్తి గలవారు సదరు టెండర్లు వేసుకుని పోస్టు ఒక్కంటికి రూ. 50/-లు ధరావత్తు చెల్లించి సదరు టెండర్లలో సదరు టెండర్లలో పాల్గొనవలసినదిగా కోరడమైనది. మిగిలిన వివరములు కార్యాలయము పనిచేయు వేళయందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	వివరములు	ధరావత్తు
1	పారిశుద్ధ్య పనులు నిరన్వహణకు 1 పోస్టులు	రూ. 50/-లు
2	రక్షిత మంచినీటి సరఫరా పంపు ఆపరేటరు 2 పోస్టులు	రూ. 50/-లు
3	వీధి లైట్లు రిపేరు చేయువానికి పోస్టు	రూ. 50/-లు
4	వాటర్ వర్క్స్ సామాన్లు	రూ. 50/-లు
5	ఆఫీసు స్వీపింగ్ చేయుటకు 1 పోస్టు	రూ. 50/-లు
6	పారిశుద్ధ్య ప్రజారోగ్య సామాన్లు	రూ. 50/-లు
7	వీధి లైట్స్ విడి భాగములు మరియు కొత్త సెట్స్	రూ. 50/-లు
8	స్టేషనరీ సామానులు సప్లయ్	రూ. 50/-లు

నోట్: గ్రామపంచాయితీ నగదు నిల్వలను బట్టి పేమెంట్లు ఇవ్వబడును.

పి.వి.సాయికుమార్, పంచాయితీ కార్యదర్శి
అప్పారావుపేట, ఆకివీడు మండలం, పశ్చిమగోదావరి జిల్లా

గ్రామపంచాయతీ కార్యాలయము - కుప్పనపూడి

ఆర్.ఓ.సి.నెం. 05/2023 **టెండరు నోటీసు** తేది. 24-03-2023

పశ్చిమ గోదావరి జిల్లా, ఆకివీడు మండలం, కుప్పనపూడి గ్రామ పంచాయితీ కార్యాలయ పరిధిలో 2023-2024 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించి ఒక సంవత్సర కాలంపాటు అనగా ది.01-04-2023వ తేదీ నుండి ది.31-03-2024వ తేదీ వరకు ఈ క్రింది తెలిపిన ప్రజారోగ్య విధులు నిర్వహించుటకు గాను వ్యక్తిగత బహిరంగ టెండరులు ది.27-03-2023వ తేదీన గ్రామ పంచాయతీ కార్యాలయములో ఉదయం గం॥ 11:00 ల నుండి స్వీకరించబడి అదే రోజు మధ్యాహ్నం గం॥ 3:00 లకు హాజరైన టెండరు దారుల సమక్షములో టెండరులు తెరవబడును. టెండరు దాఖలు చేయువారు ముందుగా నిర్ణిత ధరావత్తు రూ.1000-00/- చెల్లించవలయును. ధరావత్తు చెల్లించని టెండర్లు స్వీకరించబడవు. మిగిలిన వివరములు ఆఫీసు పనిచేయు సమయం నందు తెలుసుకొనవచ్చును.

వ.నెం	పని వివరములు	సంఖ్య	కాలము	ధరావతు
1	పారిశుధ్య పనులు నిర్వహించు వ్యక్తుల కొరకు	04	01-04-2023 నుండి 31-03-2024 వరకు	రూ.1000/-
2	రక్షత మంచినీటి సరఫరా పథకం పనులు నిర్వహించుట కొరకు	04		
3	వీధి దీపముల రిపేర్ల పనుల కొరకు (ఎలక్ట్రీషియన్)	01		
4	పారిశుధ్య ప్రజారోగ్య సామాన్లు	01		రూ.1000/-
5	వాటర్ వర్క్స్ సామాన్లు			రూ.1000/-
6	స్టేషనరీ సామానులు సప్లయ్			రూ.1000/-
	మొత్తం	09		

గమనిక: టెండర్ వేయువారు కుప్పనపూడి గ్రామస్తులై ఉండవలెను. గతంలో పనిచేసిన వారికి అధిక ప్రాధాన్యత ఇవ్వబడును. గ్రామ పంచాయతీ సాధారణ నిధుల సౌలభ్యమును బట్టి వేతనములు చెల్లించబడును. టెండరులు స్వీకరించుటకు గాని తిరస్కరించుటకు గాని పంచాయతీ కార్యదర్శికి పూర్తి అధికారము కలదు.

సం/- **పి.యన్.పి.ఆనంద భూషన్**
గ్రామ కార్యదర్శి, కుప్పనపూడి, ఆకివీడు మండలం, ప॥గో॥జిల్లా